
# కేంద్రసర్వీసుల్లో తెలుగువారికి ప్రాతినిధ్యం ఉండాలి



మాట్లాడుతున్న జీఎస్టీ అడిషనల్ కమిషనర్

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24: కేంద్ర సర్వీసులైన బ్యాంకింగ్, రైల్వేశాఖ ఉద్యోగాల్లో తెలుగువారి ప్రాతినిధ్యం పెరగాలని జీఎస్టీ అడిషనల్ కమిషనర్(ఐఆర్ఎస్) సాధు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీ పరీక్షల సదస్సులో ఆయన మాట్లాడారు. మరో ఉన్నతాధికారి జగదీశ్వర్‌రెడ్డి పోటీపరీక్షల సన్నద్ధంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృతి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ సెల్ ఇన్‌చార్జి పోట్ల కృష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుక

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలుగు భాషా మాధుర్యాన్ని వాడుక భాషగా తెలుగు రూపాంతరం చెందడానికి గిడుగు వెంకట్రామూర్తి చేసిన కృషిని కళాశాల ప్రధానాచార్యులు డా॥ జి. పద్మావతి తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విద్యార్థుల సదస్సులో ఆమె వివరించారు. కళాశాల తెలుగు విభాగం వారు ఆన్‌లైన్ వేదికగా జరిపిన సదస్సులో ఎ.సాహితి, కె. శ్రీదుర్గా, ఎండి ఆర్షియా, ఎస్. ప్రత్యూష, కె. లక్ష్మీ శిరీష, జి. భవాని అనే కళాశాల విద్యార్థినులే ప్రధాన వక్తలుగా వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా తెలుగు భాషకు గిడుగు చేసిన సేవ, తెలుగు భాష మనుగడ, ప్రస్తుత పరిస్థితి, తెలుగు భాషపై నడుస్తున్న వాదోపవాదాలు అనే అంశాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ సాయంతో విద్యార్థులకు వివరించగా ఎంతో ఆకట్టు... కుంది. ఈ కార్య... క్రమంలో తెలుగు శాఖాధ్య... క్షులు డా॥ ఎన్. విద్యాప్రవీణ, అధ్యాపకురాలు డా॥ మాధవి, కళాశాల అధ్యా... పక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో ప్రాతినిధ్యం పెంచాలి

## అడిషనల్ కమిషనర్ జిఎస్‌టి సాధు నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో తెలుగు వారి ప్రాతినిధ్యం పెరిగేలా నిరంతరం శ్రమించాలని అడిషనల్ కమిషనర్ జిఎస్‌టి, సెంట్రల్ ఎక్సైజ్ ఏపి సాధు నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలపై నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఆర్ఎస్ అధికారిగా విధులను నిర్వహిస్తున్న కూసుమంచికి చెందిన సాధు నర్సింహారెడ్డి కేంద్ర సర్వీసులలో, బ్యాంకు, రైల్వే, తదితర ఉద్యోగాలలో మన తెలుగువారి ప్రాతినిధ్యం తక్కువగా ఉండడం బాధాకరమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులకు సంబంధించిన పోటీ పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి కావాల్సిన అర్హతలు, వారికి గల విభిన్న అవకాశాలను పవర్‌పాయింట్ ద్వారా ప్రస్తుతం త్రిపుర రాష్ట్రంలో ఎస్పిగా పనిచేస్తున్న ఐపిఎస్ అధికారి (2015 బ్యాచ్) జగదీశ్వర్‌రెడ్డి వివరించారు. హైదరాబాద్‌లోని శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సుధీర్ విద్యార్థులకు గణితం, ఇంగ్లీష్, ఇతర విషయాలపై పట్టు సాధించడానికి ఎటువంటి మేళకువలు పాటించాలో అరగంట పాటు సోదహరణంగా వివరించారు. మొత్తం రెండున్నర గంటల పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎన్నో సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, కేరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ సెల్ ఇంచార్జి పి.కృష్ణవేణి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# తెలుగు వారి ప్రాతినిధ్యం పెరగాలి

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో తెలుగు వారి ప్రాతినిధ్యం పెరగాలని కూసుమంచి వాసి, ప్రస్తుతం ఏపీలో జీఎస్టీ అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న సాధు నర్సింహారెడ్డి అన్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం పోటీ పరీక్షలపై 'ఇంటరాక్టివ్ సెషన్‌'లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సర్వీసుల్లో బ్యాంక్, రైల్వే తదితర ఉద్యోగాల్లో తెలుగు వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు కావాల్సిన అర్హతలు, వివిధ అవకాశాల గురించి త్రిపురలో ఎస్పీగా పనిచేస్తున్న ఐపీఎస్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. హైదరాబాద్‌లోని శ్రీధర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ సుధీర్ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి, కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ సెల్ ఇన్‌ఛార్జి పి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ఇంటరాక్టివ్ సెషన్‌లో మాట్లాడుతున్న జీఎస్టీ అదనపు కమిషనర్

ప్రజాపక్షం

# నర్సరీల నిర్వహణపై బోటని విద్యార్థులకు శిక్షణ ప్రారంభం




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బియస్సి మూడవ సంవత్సరం బోటని విద్యార్థులకు ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీల పెంపకం పై ఈనెల 17 నుంచి ఐదు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు వెలుగుమట్ల అర్బన్ ఫారెస్టు నర్సరీలో శిక్షణను నిర్వహిస్తున్నారు. ప్రారంభ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి అధ్యక్షత వహించగా ఖమ్మం, సత్తుపల్లి డివిజన్ల ఫారెస్టు అధికారులు ప్రకాష్‌రావు, వి. సతీష్, రేంజ్ అధికారి బి. రాధిక విద్యార్థులకు అటవీ శాఖ కార్యకలాపాలు, నర్సరీల పెంపకం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. సెక్షన్ అధికారి ఎం. వేణుమాధవ్ విద్యార్థులకు నర్సరీల పెంపకంలోని వివిధ దశలు, కావాల్సిన విత్తనాలు, వాటి సేకరణ గురించి వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు విద్యతో పాటు స్వయం ఉపాధి శిక్షణను కూడా పొందాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ లక్ష్యంలో భాగంగా కళాశాల వృక్షశాస్త్ర విభాగం నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు ఈ నర్సరీల పెంపకంపై శిక్షణ ఇస్తున్నామని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి తెలిపారు. ఈ శిక్షణను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో తాము ఎంచుకున్న రంగాలలో రాణించేందుకు ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.





# ముగిసిన వృక్ష శాస్త్ర విద్యార్థుల శిక్షణా కార్యక్రమం



**ఖమ్మం అర్బన్ , డిసెంబర్ 21 (జనంసాక్షి):** ఈనెల 17వ తేదీన ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల చివరి సంవత్సరం వృక్షశాస్త్ర విద్యార్థుల నర్సరీలో శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ సుమారు ఐదు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో శిక్షణ సందర్భంగా పొందిన పరిజ్ఞానం విద్యార్థులు సమాజంలో తీసుకెళ్లి ప్రజలకు మొక్కల పెంపకం పట్ల, అడవుల పరిరక్షణ పట్ల అవగాహన కల్పిస్తే తద్వారా కొంత మేరకు భూతాప సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి ప్రవీణ మాట్లాడుతూ మొక్కల పెంపకం పై శిక్షణ జీవనోపాధి ఇవ్వటమే కాకుండా వ్యక్తిగతంగా కుటుంబానికి కూరగాయ మొక్కలు, పండ్ల వృక్షాలు పెట్టుకోవడానికి, సంరక్షించుకోవడానికి ఉపకరిస్తుందన్నరు. డెహ్రాడూన్ లో శిక్షణ సందర్భంగా తన అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు పోట్ల కృష్ణవేణి, సెక్షన్ ఆఫీసర్ ఎం. వేణు మాధవ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం.వెంకటరమణ, ఖమ్మం సత్తుపల్లి డి.ఎఫ్.ఓ.లు ప్రకాశరావు, సతీష్, ఎఫ్ ఆర్ ఓ రాధిక , ఫారెస్ట్ సిబ్బంది, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియాఛాలెంజ్..

# మొక్కలు నాటిన డిగ్రీ విద్యార్థినులు



**మనతెలంగాణ**/హైదరాబాద్ : ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా శనివారం ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మాధవి ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో తమ కళాశాల విద్యార్థినులతో మొక్కలు నాటామని అన్నారు. ఇప్పుడున్న వాతావరణంలో మార్పులకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు సిహెచ్ లోకేశ్వరి, పి.జ్యోతి, శ్వేత, సత్యవతి శైలజ, భాగ్యలక్ష్మి, మంజుల సంఘవి, శిరీష, గాయత్రి పాల్గొన్నారు.

## నర్సీరీల పెంపకంపై బాటనీ విద్యార్థినులకు శిక్షణ



**దిశ, ఖమ్మం:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం బాటనీ విద్యార్థులకు ఖమ్మం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీల పెంపకంపై ఐదురోజులపాటు శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు ఖమ్మంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ నర్సరీలో మెళకువలు నేర్పనున్నారు . ప్రారంభ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మావతి అధ్యక్షత వహించగా ఖమ్మం, సత్తుపల్లి డివిజన్ల ఫారెస్ట్ అధికారులు ప్రకాశ్ రావు, సతీష్, రేంజ్ అధికారిని రాధిక, విద్యార్థులకు అటవీశాఖ కార్యకలాపాలు, నర్సరీల పెంపకంపై అవగాహన కల్పించారు. సెక్షన్ అధికారి వేణుమాధవ్ విద్యార్థులకు నర్సరీల పెంపకంలోని వివిధ దశలు, కావాల్సిన విత్తనాలు, వాటి సేకరణ గురించి వివరించారు.

## 73 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



లర్పించారు.

ఉపేందర్ గౌడ్, నారపాగు నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యాలయాల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పద్యపఠనం, పుస్తక పఠనం పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించారు. తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. పలువురు వక్తలు మాతృభాష గొప్పతనాన్ని వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం సహకారనగర్: నిర్మల్ హృదయ్ పాఠశాలలో వేడుకలు..



ఖమ్మం రూరల్: మంగళగూడెం పాఠశాలలో ఉపాధ్యాయురాలు లూర్ద మేరీకి సన్మానం..



ఖమ్మం అర్బన్: కొత్తగూడెం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావుకు సన్మానం..



నేలకొండపల్లి: బుద్ధారం పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జమలారెడ్డి



తిరుమలాయపాలెం: సుబ్లేడు పాఠశాలలో..



కూసుమంచి: కేజీబీవీలో..



ఖమ్మం సహకారనగర్: మహిళా డిగ్రీ కాలేజీలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు..




# విద్యాభివృద్ధికి చేయూతనిస్తాం



ప్రజాపక్షం/ ఖమ్మం : మహిళలు చిన్న తనం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తాము ఎంచుకున్న రంగాలలో రాణించాలని వైస్ ప్రిన్సిపాల్ హదస్సా రాణి, ఐక్యుఏసి రాకేష్ శ్రీరామ, కృష్ణవేణి తెలిపారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన తర్వాత డిగ్రీ విద్యను అభ్యసించే విద్యార్థినులకు విద్యతో పాటు ఇతర అంశాలపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. నర్సింహారావు, కె. ఇందిర, డా॥ కె. పద్మారాణి, పద్మావతి, కవిత, మాధవీ రామారావు, శేఖర్, రాజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# డిగ్రీ అధ్యాపకులతో బంతాట!

- రెండు కళాశాలల్లో బోధించాల్సిందే
- విద్యాశాఖ ఆదేశాలతో ఆందోళన

ఈనాడు, హైదరాబాద్: వరంగల్‌లోని ఓ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడిని మొదట జనగామకు ఆన్‌డ్యూటీ ఇచ్చారు. 2 నెలల తర్వాత దాదాపు 200 కిలోమీటర్ల దూరంలోని కొత్తగూడెనికి బదిలీ చేశారు. మూడు రోజులు కొత్తగూడెంలో, మరో మూడు రోజులు సుమారు 60 కిలోమీటర్ల దూరంలోని మణుగూరు కళాశాలలో బోధించాలని ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న హిందీ అధ్యాపకులు ఒకే పట్టణం లేదా నగరంలోని రెండు కళాశాలల్లోనో.. లేక వేర్వేరు పట్టణాలు, నగరాల్లోనో పనిచేయాల్సి వస్తోంది. అధ్యాపకులు వారానికి 18 తరగతులు బోధించాలి. ద్వితీయ భాషగా హిందీ ఎంపిక చేసుకున్న విద్యార్థులు సెక్షన్‌కు 60కి బదులు 20-30 మంది ఉంటున్నారని కళాశాల విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. అధ్యాపకులకు వారానికి 10 తరగతులకు మించి పనిభారం లేదని పేర్కొంటున్నాయి. ఎక్కువ కళాశాలల్లో హిందీ సబ్జెక్టు ఉండగా అధ్యాపకులు తక్కువ ఉన్నారని.. విద్యార్థులకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో రెండు కళాశాలల్లో బోధించేలా ఆన్‌డ్యూటీ ఇస్తున్నామని తెలిపాయి. దీని ప్రకారం వారంలో 3 రోజుల చొప్పున రెండింటిలోనూ పనిచేయాలి. ఒకే పట్టణం లేదా నగరంలోని రెండు కళాశాలల్లో బోధించడం సమస్య కాదని, వేర్వేరు పట్టణాలు లేదా నగరాల్లో బోధించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారని అధ్యాపకులు వాపోతున్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి): ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారంప్రధానాచార్యులు టి.పద్మావతి అధ్యక్షతలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మాతృభాష తల్లి వంటిదని, మనం ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లి తండ్రులను మరవనట్లు మాతృభాష గొప్ప తనాన్ని మర్చిపోకుండా అందరికి దాని చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా తెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషా అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది.

## డిగ్రీతోపాటు నైపుణ్యాల పెంపు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 7: ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో 15 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రిటైర్డ్ ఆర్జేడీ దర్జన్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు చదువుతో పాటు ఆర్థిక స్వాతంత్రాన్ని పొందడానికి, జీవితంగా ఉన్నతంగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సమన్వయకర్త పోట్ల కృష్ణవేణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం 22 మార్చి 2022

## వెలుగు మట్ల లో ఘనంగా అటవి దినోత్సవం



ఖమ్మం అర్బన్, మార్చి 21 (జనంసాక్షి) మండలంలోని వెలుగుమట్ల లో సోమవారం అర్బన్ ఫారెస్ట్ కార్యాలయంలో ఘనంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగం, అటవీ శాఖ, మహిళా డిగ్రీ కళాశాల అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి బి. ప్రవీణ మాట్లాడుతూ అడవుల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సోనియా , తేజస్విని, హేమలత, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పి .కృష్ణవేణి , ఎఫ్ ఆర్ ఓ ,బి .రాధిక , ఎస్ . ఓ .వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీతో పాటు నైపుణ్యత పెంపు

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గోనె సంచుల తయారీలో 15 రోజుల పాటు శిక్షణనిచ్చి శనివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయ కర్త పోట్ల కృష్ణవేణి, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్ష్యాలను, ఉద్దేశాలను వివరించారు.విద్యార్థులు ఆర్థిక స్వాతంత్రన్ని పొందడానికి, జీవితంలో ఎదగడానికి సంఘం ఎల్లప్పుడు సహాయ సహకారాలను అందిస్తుందని సంఘం తరుపున ఆమె హామినిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఆర్‌జెడి (రిటైర్డ్ ) కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, వి. దర్జన్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న మూడేళ్ల కాలంలో వారి వారి ఆసక్తిని బట్టి నైపుణ్యాలను ఆర్జించడం ద్వారా భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగాలలో స్థిరపడేందుకు ఎంతో దోహదపడనుందని తెలిపారు. అభ్యసించు, ఆర్జించు అనే కలను సహకారం చేయవచ్చునని తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మోటార్ మెకానిజం తదితర రంగాలలో నైపుణ్యాల వల్ల ఆర్థిక స్వాలంభన సాధించవచ్చునని తెలిపారు. ఈనెల ఎనిమిదిన అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ప్రస్థావిస్తూ ఎవరి దైవమైన వారి నమ్మకమే కానీ అందరి ప్రత్యక్ష దైవం మాత్రం అమ్మ అని అమ్మ లేని బిడ్డలే ఉండరని కనుక ప్రతి ఒక్కరు అమ్మను పూజించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించి దేశ విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికై పాటుపడుతూ ప్రస్తుత విద్యార్థులకు కేరీర్‌లో గైడెన్స్ ఇవ్వడం, రిమోట్ మెంటారింగ్ ద్వారా వారిని ఇంటర్వ్యూలకు సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలే కాక హస్తకళలు వంటి నైపుణ్యలలో కూడా శిక్షణ ఇప్పించడం కళాశాలకే గర్వకారణమన్నారు. కామర్స్ అధ్యాపకులు డా॥ రాజిరెడ్డి దేశంలో ఎంత మంది ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు కొరవడడం శోచనీయమన్నారు. కళాశాల విద్యా కమిషనరేట్ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి సర్టిఫికెట్ కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. మరోక పూర్వ విద్యార్థిని ఆంగ్ల ఉపన్యాసకులైన ఎన్. పద్మావతి వందన సమర్పణ చేశారు. అధ్యాపక బృందం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. వారి శిక్షణలో తయారు చేసిన గోనె సంచులను సంతోషంగా కొనుగోలు చేయడం కొసమెరుపు.

ఆదివారం 24 ఏప్రిల్ 2022



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

ఖమ్మం టౌన్ ,ఏప్రిల్23(జనంసాక్షి)
తలసేమియా వ్యాధి నిర్మూలనకై సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త అధ్వర్యంలో ఈరోజు కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డా. నారాయణ మూర్తి , డా. గిరి సింహా రావు తలసేమియా వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ వ్యాధికి చికిత్స లేదు కాబట్టి నివారణ ఒక్కటే మార్గమన్నారు . రక్త దాన ఆవశ్యకత గురించి తెలిపి, విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు అనిత ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎమ్. మాధవి, హెల్త్ సెంటర్ కో ఆర్డినేటర్ పి. కృష్ణవేణి, మహిళా సాధికారత విభాగం కో ఆర్డినేటర్ డా. ఎస్. విద్యా ప్రవీణ, పద్మావతి మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాల ప్రదానంలో ప్రసంగిస్తున్న డాక్టర్ దర్జన్, వేదికపై ప్రిన్సిపల్ పద్మావతి, కృష్ణవేణి తదితరులు

## 'నైపుణ్యాలతో మహిళల ఆర్థిక స్వావలంబన'

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థినులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలని విశ్రాంత వరంగల్ ఆర్‌జేడీ డాక్టర్ బి.దర్జన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జనపనార సంచుల తయారీలో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు శనివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మోటార్ మెకానిజం మొదలైన నైపుణ్యాలను ఆర్జించటం వల్ల ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి అధ్యక్షత వహించగా పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త పోట్ల కృష్ణవేణి, అధ్యాపకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీతోపాటు నైపుణ్యాల పెంపే లక్ష్యం

ఖమ్మంఖానాపురంహవేలి,మే7: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జూట్ బ్యాగుల తయారీలో 15రోజుల శిక్షణ ముగింపు శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిఅ వరంగల్ ఆర్‌జేడీ రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.దర్శన్ హజరై మాట్లాడారు.

## విద్యతో పాటు నైపుణ్యాల పెంపు

**దిశ ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యూట్ బ్యాగ్ తయారీలో 15 రోజుల శిక్షణ ముగింపు శని వారం ఉదయం సర్టిఫికెట్ల ప్రదానోత్స వంతో ముగిసింది. పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయ కర్త పోట్ల కృష్ణవేణి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. విద్యార్థులు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందడానికి, జీవితంలో ఎదగడానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలను అందిస్తుందని హామీ ఇ చ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ ఆర్జేడీ(రి టైర్డ్), కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, కళాశాల పూర్వ విద్యార్థి అయిన దర్శన్ మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న మూడు సంవత్సరాలలో వారివారి స్థాయిని బట్టి నైపుణ్యాలను ఆర్జించడం ద్వారా గాంధీ 'అభ్యసిస్తూ అర్జించు' అనే కలను సాకారం చేయవచ్చన్నారు. మహిళలు పురుషులతో



మాట్లాడుతున్న దర్శన్

సమానంగా ఎలక్ట్రికల్, మొదలైన నైపుణ్యాలను నేర్చుకోవ డంతో ఆర్థిక స్వావలంబన సాధించవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సమావే శంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్‌పై శిక్షణ



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసి స్తున్న విద్యార్థినులకు పలు అంశాలతో పాటు జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్‌పై శిక్ష ణనిచ్చి ఉద్యోగ అవకాశం పొందెవిధంగా శిక్షణనిస్తున్నామని కళాశాల ప్రిన్సి పాల్ డా॥ జి. పద్మావతి తెలిపారు. కళాశాల ఖమ్మంలో టిఎస్‌కెసి టాస్క్ (తె లంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ) ఆధ్వర్యంలో సోమవారం మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూము శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో లైఫ్ స్కిల్స్, కమ్యూనికే షన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తున్నామని తెలి పారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రిసోర్స్ పర్సన్ అనిత, టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, మెంటర్ కవిత, విద్యార్థినులు పాల్గొన్నారు.